TGTEL/25/A0827
# ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
సెల్ : 9440060406
నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 281 | ఆదివారం 04-10-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## మనకు ఏఐ-ఆధారిత దళం ఉండాలి:
### ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్



- సుఖోయ్ ఎస్‌యూ-57 అందించేందుకు రష్యా సిద్ధం.
- భారత్‌లోనే ఉమ్మడి ఉత్పత్తికి అవకాశం.
- భవిష్యత్ యుద్ధాలకు ఏఐ ఆధారిత దళం అవసరం.
- 114 రఫేల్ విమానాల ఒప్పందంపై చర్చలు.
- ఏటా 36--40 యుద్ధ విమానాలు అవసరం.
- సొంతంగా యుద్ధ విమాన ఇంజిన్ల తయారీ అవసరం.

2లో..



2లో..

- స్మిత్ మచ్చర్ అబుధాబిలో చికిత్స.
- వేగంగా కోలుకుంటున్నారని భారత ఎంబసీ వెల్లడి.
- కుటుంబ సభ్యులు, అధికారులతో ఎంబసీ టచ్‌లో ఉంది.
- స్మిత్‌ను దుబాయ్ యువరాజు హమ్దాన్ పరామర్శించారు.

## 'మాకు గర్వకారణం'..
స్మిత్ మచ్చర్‌కు దుబాయ్ యువరాజు ఆత్మీయ ముద్దు

## ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి
### సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో విద్య, వైద్యానికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శనివారం సీఎంవో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆసుపత్రుల నిర్మాణం, పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఆసుపత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను మొదలు పెట్టాలని, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికారాలను కొనుగోలు చేసి, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆసుపత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. సంబంధిత జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయిలో ప్రతీ వారం వీటిపై సమీక్ష నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా సమావేశంలో అధికారులతో చర్చించారు.

పేజి 2లో ▶



## 'బొల్లారం' కేసు..
దోపిడీలు చేసేందుకే ఆయుధాల చోరీ:
### సీపీ సుమతి



బొల్లారం ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో 7 మంది అరెస్టు.
ప్రధాన నిందితుడు మల్లేశ్ వివరాలతో దర్యాప్తులో పురోగతి.
అరెస్టైన వారిలో ముగ్గురు ఆర్మీ సిబ్బంది.
కేసులో ఉగ్ర లింకులు లేవు: పోలీసులు.
ఆయుధాలతో బెదిరించి దోపిడీలకు కుట్ర.
బ్యాంకులు, జ్యావెలరీ షాపులను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడి.

2లో..

## గౌరవెల్లి భూసేకరణ, పునరావాస సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



-నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్ర సచివాలయంలో శనివారం గౌరవెల్లి ప్రాజెక్టుపై నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూసేకరణ, పునరావాస ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నిధులు ఇప్పటికే సంబంధిత జిల్లాల కలెక్టర్లకు చేరాయని మంత్రి తెలిపారు.

పేజి 2లో ▶

## కామన్ పాస్‌తో సులభ ప్రయాణం
### మెట్రో, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



- ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యం.. మెట్రో--ఆర్టీసీ అనుసంధానానికి శ్రీకారం
- ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి

హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మెట్రో రైలు, టీజీఎస్‌ఆర్టీసీ బస్సు సేవలను అనుసంధానం చేస్తూ ప్రవేశపెట్టిన ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ ద్వారా ప్రయాణికులకు ఒకే పాస్‌తో మరింత సులభంగా గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం కల్పించింది. ఈ సౌకర్యం అమలు తీరును స్వయంగా పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేష్, నవీన్ యాదవ్, అధికారులు కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పలువురు ప్రయాణికులతో నేరుగా మాట్లాడి కామన్ పాస్ వినియోగం ఎలా ఉంది? మెట్రో నుంచి బస్సుకు మారే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా?

పేజి 2లో ▶

## నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



2లో..

## పాకిస్థాన్ పై టీమ్ ఇండియా విజయం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం




2లో..

ఆసియా క్రీడల్లో పాకిస్థాన్‌పై భారత్ విజయం.
పురుషుల క్రికెట్‌లో టీమ్ ఇండియాకు స్వర్ణ పతకం.
జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు సీఎం

# ఓట్ బచావో - దేశ్ బచావో' ర్యాలీని విజయవంతం చేయండి: ఇండియా కూటమి నాయకుల పిలుపు

రాజన్న సిరిసిల్ల జిల్లా / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)

అక్టోబర్ 8న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 'ఓట్ బచావో - దేశ్ బచావో' భారీ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇండియా కూటమి నేతలు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల సంయుక్త రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. న్యూఢిల్లీలో జాతీయస్థాయి ఇండియా కూటమి తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా జిల్లాలో చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి




మంద సుదర్శన్ మాట్లాడుతూ.. దేశంలో పెరిగిపోతున్న ఓటు చోరీకి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయడంలో భాగంగానే సెప్టెంబర్ 30న ఢిల్లీలో జాతీయ సమావేశం జరిగిందన్నారు. అందులో భాగంగా అక్టోబర్ 2 నుండి 8 వరకు 'సేవ్ డెమోక్రసీ వీక్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశ విధానాలను అక్టోబర్ 7 వరకు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరుస్తామని చెప్పారు. అనంతరం అక్టోబర్ 8న జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ పోరాటంలో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆకునూరి బాలరాజు, షేక్ రియాజ్, శివప్రసాద్, రాకేష్, ప్రశాంత్, షేక్ బాబు ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# వెల్జీపురం సబ్‌స్టేషన్‌కు రూ.3.76 కోట్ల మంజూరు

- 20 ఏళ్ల లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- నాలుగు గ్రామాల రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు మార్గం
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చొరవతో మంజూరు

ఇల్లంతాకుంట మండలం / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)

గత రెండు దశాబ్దాలుగా లో-వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వెల్జీపురం, ఓబులాపురం, చిక్కుడువానిపల్లె, రామోజీపేట గ్రామాల రైతులకు శుభవార్త అందింది. ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే లక్ష్యంతో రూ.3.76 కోట్ల అంచనా వ్యయంతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైంది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవతో పాటు ఎన్‌పీడీసీఎల్ సీఎండీ, డీఈ అంజయ్య, ఏఈలు గుడెల్లి శ్రీనివాస్, నగేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ వంగపల్లి రఘుపతి రెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది కనకయ్య, నరేష్ సహకారంతో సబ్‌స్టేషన్ మంజూరు ప్రక్రియ పూర్తయింది. ఈ సందర్భంగా హైదరాబాద్ సచివాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సబ్‌స్టేషన్ మంజూరు పత్రాన్ని వెల్జీపురం సర్పంచ్ నాయిని నవీన్ కుమార్‌కు అందజేశారు. సబ్‌స్టేషన్ మంజూరుపై సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా వెంకటేశం, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సబ్‌స్టేషన్ ఏర్పాటుతో దీర్ఘకాలంగా రైతులు ఎదుర్కొంటున్న లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా




అందడంతో పంటల సాగు మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగానే ఈ సబ్‌స్టేషన్ మంజూరైందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. సబ్‌స్టేషన్ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎన్‌పీడీసీఎల్ అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బందికి సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే బీజేపీ ధ్యేయం: క్షేత్రస్థాయి పరిశీలనలో హరిదాసు

- సర్ ప్రోగ్రామ్ గడువు ఈనెల 7 వరకు మాత్రమే.. ఓటర్లు మున్సిపల్, ఎమ్మార్వో ఆఫీసుల్లో సంప్రదించాలి
- బోగస్, ద్వంద్వ ఓట్ల తొలగింపుకే ప్రత్యేక డ్రైవ్: వేములవాడలో బిఎల్ ఏలతో స్టేట్ ఇన్ ఛార్జ్ సమావేశం

వేములవాడ / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)

వేములవాడ పట్టణంలో జరుగుతున్న సర్ ప్రోగ్రామ్ ప్రక్రియను శనివారం బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ సర్ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ హరిదాసు విచ్చేసి, పట్టణంలోని పలు వార్డుల బిఎల్‌ఏ (దీూా)లతో సమావేశమై పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, స్టేట్ ఇన్‌ఛార్జ్ హరిదాసు మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి ఒక్క అర్హులైన భారతీయుడికి ఓటు హక్కు కల్పించాలనేదే తమ పార్టీ ఆశయమని తెలిపారు. పక్క దేశాల నుంచి వచ్చిన చొరబాటుదారుల ఓట్లను, అలాగే రెండు చోట్ల నమోదైన ద్వంద్వ ఓట్లను తొలగించడానికే ఈ సర్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున, కొత్తగా ఓటు హక్కు దరఖాస్తు చేసుకునే వారు మరియు నోటీసులు వచ్చిన వారు 13 రకాల గుర్తింపు కార్డులతో మున్సిపల్ కమిషనర్ లేదా తహశీల్దార్ ఎదుట వివరణ ఇవ్వాలని కోరారు. అనంతరం పట్టణ శాఖ తరఫున హరిదాసును స్వామివారి ప్రసాదం, కండువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి శంకర్, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్,





జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, వివేక్ రెడ్డి, జవ్వాజి శేఖర్, కోల మారుతి, మల్లేశం యాదవ్, సాయి మోక్షిత్, హరీష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో హోరాహోరీగా కబడ్డీ పోటీలు

- 68 జట్లతో ఉత్సాహభరితంగా క్రీడా సమరం
- 1300 మంది క్రీడాకారుల ప్రతిభకు వేదికగా జూనియర్ కళాశాల మైదానం
- క్రీడాకారులతో పరిచయ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

వేములవాడ / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)

వేములవాడ జూనియర్ కళాశాల మైదానంలో కబడ్డీ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 68 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. సుమారు 1300 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటూ తమ ప్రతిభను చాటుతున్నారు. క్రీడాకారుల ఉత్సాహంతో జూనియర్ కళాశాల మైదానం సందడిగా మారింది. మ్యాచ్‌లను వీక్షించేందుకు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. వివిధ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా పోటీలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నేడు నిర్వహించిన క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడల ప్రాధాన్యతను వివరించి, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.



# అదనపు కట్నం వేధింపులకు వివాహిత ఆత్మహత్య: బావుసాయిపేటలో విషాదం

- అత్తమామల వేధింపులు తాళలేక ఉరివేసుకుని మహిళ బలవన్మరణం

కొనరావుపేట మండలం / అక్టోబర్ 03ప్రజాదివాస్)



కోనరావుపేట మండలం బావుసాయిపేటలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గెంటే రేణ (32) అదనపు కట్నం వేధింపులు తాళలేక దూలానికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి అక్క గడ్డం మమత అందించిన ఫిర్యాదు ప్రకారం... రేణకు 15 సంవత్సరాల క్రితం గెంటే ప్రశాంత్‌తో పెద్దల సమక్షంలో వివాహమైంది. కాగా, గత నాలుగు నెలలుగా భర్త ప్రశాంత్‌తో పాటు అత్త కొమురవ్వ, ఆడబిడ్డ పద్మ అదనపు కట్నం తెవాలంటూ తీవ్రంగా వేధించడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి అక్క ఫిర్యాదు మేరకు ఎస్సై దీ. రామ్మోహన్ కేసు నమోదు చేయగా, సీఐ ఖ. రవీందర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు వేగవంతం చేశారు.

# ట్వినింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా కేంద్రీయ విద్యాలయ సందర్శన......




వీర్నపల్లి, అక్టోబర్ 03 ప్రజా దివాస్

పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ వీర్నపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, సిరిసిల్లను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేంద్రీయ విద్యాలయంలోని తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, ఆర్ట్ రూమ్,కంప్యూటర్ ల్యాబ్,క్రీడా సదుపాయాలు, డిజిటల్ బోధనా విధానాలు తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠశాలలో అమలు చేస్తున్న వినూత్న బోధనా పద్ధతులు, విద్యా కార్యకలాపాలను వివరించారు. విద్యార్థులు పరస్పరం పరిచయాలు చేసుకొని, వివిధ విద్యా మరియు సాంస్కృతిక అంశాలపై తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సహకారం, పరస్పర అభ్యాసం, నాయకత్వ లక్షణాలు మరియు 21వ శతాబ్దపు నైపుణ్యాలు పెంపొందించడానికి అవకాశం లభించింది. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ కౌశలేంద్ర ప్రతాప్ సింగ్, వీర్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రజిత, ఉపాధ్యాయులు ప్రవీణ,మౌనిక,మనోజ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండో రోజూ ఆకట్టుకున్న 'రాష్ట్రస్థాయి కబడ్డీ' పోటీలు

వేములవాడ / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)





వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు శనివారం ఉత్కంఠభరితంగా సాగాయి. వివిధ జిల్లాల నుంచి హాజరైన బాలురు, బాలికల జట్లు పక్కా వ్యూహాలతో తలపడటంతో ప్రతీ మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. పోటీలను తిలకించేందుకు ప్రేక్షకులు, క్రీడాభిమానులు భారీగా తరలివచ్చారు. క్రీడాకారుల సవాలు కూతలు, ప్రేక్షకుల ఈలలు, కేరింతలతో మైదాన ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. మ్యాచ్‌లు రసవత్తరంగా సాగుతుండటంతో క్రీడాభిమానులు ఉత్సాహంగా జట్లను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

8

# వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని... ప్రియుడితో కలిసి భర్తను చంపించిన భార్య

భూపాలపల్లి జిల్లా గణపురం మండలం / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)

ఇద్దరికీ పెళ్లై పదేళ్లు అయ్యింది. వీరి కాపురానికి ఇద్దరు పిల్లల సంతానం. భార్య కోరిక మేరకు భర్త ఇల్లరికం వచ్చేశాడు. అత్తారింటికి వచ్చి ప్లంబర్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంటి దగ్గర ఉంటున్న భార్యకు అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం భర్తకు తెలిసింది. భర్త పద్ధతి మార్చుకోవాలని భార్యను హెచ్చరించాడు. అయితే భర్త బతికి ఉంటే తమ అక్రమ సంబంధం కొనసాగదని...తన ప్రియుడిని కలుసుకోలేనని భావించిన భార్య అతడిని అంతమట్నొందించాలని నిర్ణయించుకుంది. ఇదే విషయాన్ని ప్రియుడికి చెప్పింది. ప్రియుడు అతడి స్నేహితుడి సాయంతో భర్తకు పురుగులు మందు కలిపిన మద్యం తాగించి హత్య చేశారు. దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అంతా నమ్మారనుకుంటున్న తరుణంలో మృతుడి తల్లికి కోడలిపై అనుమానం వచ్చింది. తన కుమారుడిది ముమ్మాటికి హత్యే అని పోలీసులకు పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా అసలు గుట్టు రట్టు అయ్యింది.ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను భార్య ప్రియుడితో కలిసి హతమార్చింది. ప్రియుడితో కలిసి పురుగుల మందు కలిపిన మద్యం తాగించి హత్య చేయించింది. అనంతరం తన భర్తది ఆత్మహత్యగా చిత్రీకరించింది. అయితే మృతుడి తల్లి ఫిర్యాదుతో హత్య ఉదయంతం బయటపడింది.ఈ షాకింగ్ ఘటన భూపాలపల్లి జిల్లాలో జరిగింది.భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన సుమలతకు గొల్లపల్లికి చెందిన పెండల సంపత్(32) అనే వ్యక్తితో వివాహం జరిగింది. ఈ దంపతుల పదేళ్ల కాపురానికి ఇద్దరు పిల్లలు సంతానం. అయితే సంపత్ భార్య కోరిక మేరకు అత్తగారింట్లోనే ఉంటూ ప్లంబర్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.శ్రీకాంత్ అనే వ్యక్తితో సుమలతకు ఇల్లీగల్ అఫైర్ బుద్దారం గ్రామంలో ఇంటి వద్దే ఉంటున్న సుమలతకు అదే గ్రామానికి చెందిన ఉమ్మల శ్రీకాంత్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అదికాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది.కొన్నాళ్లుగా భర్తకు తెలియకుండా సుమలత ఈ వ్యవహారాన్ని చాటుమాటుగా నడుపుతుంది. అయితే తన భార్య ఇల్లీగల్ అఫైర్ గురించి తెలుసుకున్న భర్త నిఘా పెట్టాడు. ఆ నిఘాలో భార్యకు శ్రీకాంత్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది అని తేలింది. దీంతో భార్యను పద్ధతి మార్చుకోవాలని సంపత్ హెచ్చరించాడు. అనంతరం భార్యతో యథావిధిగా నడుచుకుంటున్నాడు. హత్య ఎలా జరిగిందంటే? తన అక్రమ సంబంధం గురించి భర్తకు తెలిసిపోవడం...నిఘా పెట్టడంతో సుమలత తట్టుకోలేకపోయింది. ప్రియుడి ఎడబాటు భరించలేనని నిర్ణయించుకుంది. భర్త కంటే ప్రియుడే ముఖ్యమని భావించిన ఆమె తమ ఇల్లీగల్ అఫైర్‌కు అడ్డుగా ఉన్న భర్తను ఎలాగైనా చంపాలని సుమలత నిర్ణయించుకుంది.ఇదే విషయాన్ని ప్రియుడు శ్రీకాంత్‌కు తెలియజేసింది. ఇద్దరూ కలిసి సంపత్‌ను హత్య చేస్తేనే క లిసి ఉండొచ్చు అని డిసైడ్ అయ్యారు. అంతే హత్యకు స్కెచ్ వేశారు. ఈ క్రమంలో శ్రీకాంత్ తరుణ్ అనే వ్యక్తిని కలిశాడు.తమకు సహకరిస్తే రూ.లక్ష ఇస్తామని చెప్పి తరుణ్ అనే వ్యక్తి సహకారంతో సెప్టెంబర్ 17వ తేదీన సంపత్‌ను మద్యం తాగేందుకు పిలిచాడు శ్రీకాంత్. గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో పురుగుల మందు కలిపిన మద్యం తాగించారు. పురుగుల మందు కలిపిన మద్యం తాగిన సంపత్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంపత్ మరణించాడని డిసైడ్ అయ్యాక మృతదేహాన్ని బైక్‌పై ఇంటికి తీసుకెళ్లారు తరుణ్, శ్రీకాంత్. ఇంట్లో సంపత్



మృతదేహం చుట్టూ పురుగుల మందు చల్లి తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని సంపత్ కుటుంబ సభ్యులను, గ్రామస్తులను సుమలత నమ్మించింది.దొరికిపోయింది ఇలా! ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు రంగంలోకి దిగారు.సంపత్ కుటుంబ సభ్యులు, అత్తారింటి వారు,బంధువులు అంతా ఆత్మహత్య అని చెప్పడంతో ఆత్మహత్యగా కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం పూర్తి చేశారు. ఆత్మహత్య అని పోలీసులు కేసు నమోదు చేయడంతో తాము తప్పించుకున్నామని సుమలత, శ్రీకాంత్ భావించారు.భర్త మృతి చెందినప్పటకీ సుమలతలో ఎలాంటి బాధ, ఆవేదన లేకపోవడం...ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడటం గమనించిన మృతుడి తల్లి కోడలిపై అనుమానం పెంచుకుంది. తన కుమారుడిని కోడలే హత్య చేయించింది అని నిర్ణయానికి వచ్చింది. తన కొడుకుది ముమ్మాటికీ హత్యేనని సంపత్ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీంతో భయపడిన సుమలత, శ్రీకాంత్‌లు పెద్దల సమక్షంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారికి వైద్య పరీక్షలు నిర్వహించి జడ్జి ఎదుట హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దీంతో నిందితులను పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

# కొడిమ్యాలలో విద్యుత్ షాక్‌తో గృహిణీ మృతి..

కోడిమ్యాల మండలం / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)



ఆ కుటుంబం ఎన్నో ఆశలతో కొత్త ఇంటిని నిర్మించుకుంది. నెల రోజుల క్రితమే నూతన గృహ ప్రవేశం చేసి ఆనందంగా అడుగుపెట్టారు. ఇంటి నిర్మాణం పూర్తయిందన్న సంతోషం ఎంతోకాలం నిలవకముందే ఆ కుటుంబాన్ని విధి విషాదంలోకి నెట్టింది,శుక్రవారం రోజున ఉదయం విద్యుత్ షాక్‌కు గురై కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన జనగం రూప (30) మృతి చెందడంతో కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. స్థానికుల కథనం మేరకు రూప భర్త నరేష్ గల్ఫ్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నారు. నెల రోజుల క్రితం గల్ఫ్ నుంచి స్వగ్రామానికి వచ్చిన నరేష్ నూతనంగా నిర్మించిన ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి గృహ ప్రవేశం నిర్వహించారు. ఆ ఆనందం ఎక్కువ రోజులు నిలవకముందే ఉపాధి కోసం నరేష్ తిరిగి గల్ఫ్‌కు వెళ్లారు. ఇంతలోనే రూప విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. భార్యను కోల్పోయిన నరేష్‌కు, తల్లిని కోల్పోయిన ఇద్దరు కుమారులకు ఈ ఘటన తీరని లోటుగా మిగిలింది. నిన్నటి వరకు నవ్వులతో కళకళలాడిన కొత్త ఇల్లు ఒక్కసారిగా విషాదంతో నిండిపోయింది. ఘటన స్థలాన్ని స్థానిక పోలీసులు పరిశీలించారు.

# కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్న సీఐ వీరా ప్రసాద్

వేములవాడ / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ పోటీలకు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ హాజరై మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఆటగాళ్లు ఎంతో ఉత్సాహంతో, హోరాహోరీగా తలపడుతూ తమ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన 68 జట్లకు చెందిన దాదాపు 1,300 మంది క్రీడాకారులు ఈ కబడ్డీ సమరంలో పాల్గొంటున్నారు. మైదానంలో పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతుండటంతో క్రీడాభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆటగాళ్లను ఉత్సాహపరుస్తున్నారు.

# ఉత్సాహపూరితంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు.. క్రీడాకారులను పరిచయం చేసుకున్న మున్సిపల్ చైర్మన్ రాజు, ఆది కార్తీక్

వేములవాడ / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. పోటీలకు విచ్చేసిన క్రీడాకారులను వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆది కార్తీక్ పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా, హోరాహోరీగా తలపడుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు, వసతి ఏర్పాట్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన 68 జట్లకు చెందిన దాదాపు 1,300 మంది క్రీడాకారులు ఈ తగ్గపోరు పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మైదానంలో కబడ్డీ మ్యాచ్‌లు అత్యంత ఆసక్తికరంగా సాగుతుండటంతో ప్రేక్షకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్నారు.

# కూతలతో మారుమోగుతున్న మైదానం: వేములవాడలో రసవత్తరంగా కబడ్డీ లీగ్ మ్యాచ్‌లు!

- పాయింట్ల వేటలో విరుచుకుపడ్డ బాలురు, బాలికల జట్లు!
- ముఖ్య మ్యాచ్‌ల వివరాలు - పాయింట్ల స్కోర్ ఇవే:
- బాలికల విభాగం:

వేములవాడ./ అక్టోబర్ 03 (ప్రజాదివాస్)



కొత్తగూడెం అద్భుత విజయం: జగిత్యాలపై కొత్తగూడెం జట్టు 59-08 పాయింట్ల తేడాతో ఆధిపత్యం ప్రదర్శించింది. సూర్యాపేట జోరు: సిరిసిల్ల జట్టుపై 63-30 పాయింట్లతో సూర్యాపేట విజయం సాధించింది. నిజామాబాద్ ఘనవిజయం: పెద్దపల్లి జట్టుపై 56-05 పాయింట్ల భారీ తేడాతో నిజామాబాద్ జయకేతనం ఎగురవేసింది. రంగారెడ్డి గెలుపు: మెదక్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రంగారెడ్డి 57-28 పాయింట్లతో విజయం సాధించింది. నల్గొండ: ములుగుపై 40-22 పాయింట్లతో గెలుపొందింది. మహబూబాబాద్: సంగారెడ్డిపై 57-14 పాయింట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. కామారెడ్డి: హన్మకొండపై 52-12 పాయింట్లతో ఘనవిజయాన్ని సాధించింది. ఇతర మ్యాచ్‌లు: ఖమ్మం (42-38 జం జనగామ), వనపర్తి (48-39 జం సిద్దిపేట), నిర్మల్ (48-26 జం నారాయణపేట), నాగర్‌కర్నూల్ (52-08 జం ఆసిఫాబాద్), యాదాద్రి భువనగిరి (41-31 జం భూపాలపల్లి), కరీంనగర్ (43-28 జం హైదరాబాద్-1), మంచిర్యాల (36-22 జం వరంగల్), హైదరాబాద్-2 (38-33 జం మహబూబ్‌నగర్) జట్లు విజయం సాధించాయి.

**బాలుర విభాగం:**

హైదరాబాద్-1 ప్రభంజనం: మహబూబాబాద్ జట్టుపై హైదరాబాద్-1 జట్టు 70-24 పాయింట్ల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. నల్గొండ విజయం: మెదక్ జట్టుపై 53-11 పాయింట్ల ఆధిక్యంతో నల్గొండ జయకేతనం ఎగురవేసింది. వనపర్తి జోరు: ఆసిఫాబాద్‌పై 56-20 పాయింట్ల తేడాతో వనపర్తి గెలుపొందింది. గద్వాల్ ఘనవిజయం: వరంగల్‌పై 54-24 పాయింట్లతో గద్వాల్ జట్టు విజయం సాధించింది. సూర్యాపేట విజయం: సిరిసిల్ల జట్టుపై 48-15 పాయింట్లతో విజయం సాధించింది. ఇతర మ్యాచ్‌లు: హైదరాబాద్-2 (39-20 జం నిర్మల్), నారాయణపేట (49-26 జం సిద్దిపేట), హన్మకొండ (48-38 జం రంగారెడ్డి), మేడ్చల్ (44-20 జం జనగామ), సంగారెడ్డి (47-13 జం మంచిర్యాల), ఖమ్మం (45-36 జం నాగర్‌కర్నూల్), కరీంనగర్ (43-28 జం భూపాలపల్లి) జట్లు గెలుపొందాయి.

# ఆది శ్రీనివాస్ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు

- "హామీలు అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలు!"
- ఆది శ్రీనివాస్‌పై చల్మెడ లక్ష్మీనరసింహారావు ధ్వజం

వేములవాడ । అక్టోబర్ 03 (ప్రజాదివాస్)




వేములవాడ: వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు. శనివారం వేములవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. ఆది శ్రీనివాస్ సిరిసిల్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలను చల్మెడ తీవ్రంగా ఖండించారు. మాట్లాడే వాక్చాతుర్యం ఉన్నప్పటికీ, ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేసే శక్తి లేదని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు.

**మిడ్ మానేరు బాధితులకు పరిహారం చెల్లించాలి**

మిడ్ మానేరు ముంపు గ్రామాల బాధితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చల్మెడ డిమాండ్ చేశారు. సంకెపల్లి తదితర గ్రామాల్లో బాధితులకు ?5.04 లక్షల పరిహారం అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ముంపు సమస్యలను 2014 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిహారం, ఇళ్ల స్థలాలు, ఇతర నిధుల ద్వారా పరిష్కరించిందని ఆయన పేర్కొన్నారు. అప్పర్ మానేరు బాధితులు, పెండింగ్ పరిహారాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత, మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపైనా ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

**అక్వా హబ్‌ను ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు?**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ చొరవతో చేపట్టిన అక్వా హబ్, చేపల పెంపకం పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నం జరిగిందని చల్మెడ తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదో స్పష్టం చేయాలని ప్రశ్నించారు.

**8 వేల ఎకరాల ఆరోపణలపై ఆధారాలు చూపాలి**

బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూములను కబ్జా చేశారంటూ చేసిన ఆరోపణలకు ఆధారాలు వెల్లడించాలని చల్మెడ డిమాండ్ చేశారు. ఏ గ్రామంలో ఎంత భూమి కబ్జా జరిగిందో వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ అంశంపై ఆర్‌టీఐ ద్వారా కలెక్టర్‌ను సమాచారం కోరినట్లు తెలిపారు. భూసేకరణకు సంబంధించిన వివరాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఆలయ పనుల పూర్తికి తేదీ ప్రకటించాలి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, పునర్నిర్మాణ పనులపై కూడా చల్మెడ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పనులు ఎప్పుడు పూర్తవుతాయో, భక్తులకు స్వామివారి దర్శనం ఎప్పటి నుంచి కల్పిస్తారో ప్రభుత్వం స్పష్టమైన తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.
మొదటి దశ పనులకు కేటాయించిన నిధుల వినియోగంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని, రెండో దశలో కేటాయించిన నిధులతో పనులు ఎప్పుడు పూర్తవుతాయో స్పష్టం చేయాలని కోరారు.

# కబడ్డీ పోటీలను తిలకిస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ / అక్టోబర్ 03 (ప్రజాదివాస్)





వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల ప్రాంగణానికి ఆయన శనివారం సాయంత్రం విచ్చేసి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ప్రజా ప్రతినిధులతో కలిసి మ్యాచ్‌లను అయన తిలకిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన 68 జట్లకు చెందిన దాదాపు 1,300 మంది క్రీడాకారులు ఈ తగ్గపొరు పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆటగాళ్లకు వసతి, భోజనం తదితర ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మైదానంలో కబడ్డీ మ్యాచ్‌లు అత్యంత ఆసక్తికరంగా సాగుతుండటంతో క్రీడాభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్రీడాకారులను ఉత్సాహపరుస్తున్నారు.

# రామన్నపేట పాఠశాలలో ఉపాధ్యాయులను వెంటనే నియమించాలి

- డిప్యూటేషన్లు రద్దు చేయకపోతే ఆందోళన తప్పదు: మాజీ సర్పంచ్ దుమ్ము ఆనంద్ హెచ్చరిక
- నెల రోజులైనా స్పందించని కలెక్టర్.. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రుల ఆందోళన




చందుర్తి మండలం./ అక్టోబర్ 03 (ప్రజాదివాస్)

చందుర్తి మండలం రామన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ స్థానాలను వెంటనే భర్తీ చేయాలని మాజీ సర్పంచ్ దుమ్ము ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో ఏడో తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో మొత్తం నలుగురు ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, అందులో ఇద్దరు ఉపాధ్యాయులను మండల విద్యాధికారులు వేరే పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించారని తెలిపారు. దీనివల్ల విద్యార్థుల చదువు దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై నెల రోజుల కిందటే జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, డిప్యూటేషన్‌పై వెళ్లిన ఇద్దరు ఉపాధ్యాయులను తిరిగి రామన్నపేట పాఠశాలలోనే నియమించాలని.. లేనిపక్షంలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆనంద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ (ూూరాజ) అధ్యక్షురాలు కన్నం ఆదిలక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్ బాసోజి వేణు, మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, పాఠశాల మాజీ ూవీజ చైర్మన్ ముదిగంపల్లి బాబు, వార్డు సభ్యులు పోతరాజు సునీత, దుమ్ము అరుణ, ముదిగంపల్లి అరుణ, కోరుట్ల స్వామి, అనుపాటి హరిత, జీడి నాగమణి, వేల్పుల రాజు, మెరుగు సుశీల, బత్తుల లత తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ ల చెక్ పవర్ పై ఆంక్షలు విధిస్తూ ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

- మండల ఉప సర్పంచల ఫోరం డిమాండ్

ముస్తాబాద్ / అక్టోబర్ 3 ప్రజా దివాన్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉప సర్పంచ్ల చెక్ పవర్ పై ఆంక్షలు విధిస్తూ ఇచ్చిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఉప సర్పంచుల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అట్టి పల్లెలను అభివృద్ధి చేస్తూ అదే విధంగా ప్రభుత్వం అందించే పథకాలను పారదర్శకంగా ప్రతి అర్హుడికి అందజేసే బాధ్యత స్థానిక సర్పంచ్ పై ఎంత ఉందో ఉపసర్పంచ్ పై కూడా అంతే ఉంది మీరు విధించిన ఈ ఆంక్షలు వల్ల సర్పంచు ఉపసర్పంచ్ ల మధ్య విభేదాలకు వివాదాలకు దారితీస్తూ పల్లెల ప్రగతిని ఆగిపోయే పరిస్థితి కనబడుతుంది అన్నారు ఉప సర్పంచ్ లు సంతకం చేసే చెక్కుల కాల పరిమితి వారం రోజులు గా విధిస్తూ జరిచేసిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని సర్పంచులపై ప్రేమ వలకపోయడం ఎంతవరకు సమంజసం అన్నారు ఈ నిబంధన అడ్డుపెట్టుకొని సర్పంచ్ మరియు కార్యదర్శి లు కావాలని చెక్కులు లేటుగా అందజేస్తే లేదా బిల్లులలో జాప్యం చేస్తే దానికి ఎవరు బాధ్యులు మంత్రి సీతక్క సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు ఈ విధమైన నిబంధనలు తీసుకొచ్చి మీరు సర్పంచ్ కి స్వేచ్ఛనివ్వడం వల్ల నిధుల దుర్వినియోగం అధికార దుర్వినియోగం అవినీతి పెరిగే అవకాశం ఉంది అన్నారు ఇంతవరకు రాష్ట్రంలో ఏ గ్రామ పంచాయతీలోనైనా ఉద్దేశపూర్వకంగా ఎక్కడ కూడా ఒక ఉపసర్పంచ్ చెక్కులను ఆపిన దాఖలాలు ఎక్కడ లేవు అన్నారు,

# ముదిరాజ్‌లకు ప్రత్యేక నిధులు కేటాయించి జీవో 6 అమలు చేయాలి..

ప్రజాదివాస్



మహాసభ రాష్ట్ర పిలుపు మేరకు ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ముదిరాజ్‌ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి, జీవో నంబర్ 6ను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో ముదిరాజ్‌లకు మూడు ఎకరాల భూమిని కేటాయించి, చేపల పెంపకం, పండ్లు, పలారాల ద్వారా జీవనోపాధి పొందే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లోని చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టి, వాటి రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, బెస్తవాళ్లు ఉన్నారనే కారణంతో కుంటలు, చెరువులలో ముదిరాజ్‌లకు సభ్యత్వం కల్పించడం లేదని ఆరోపించారు. చేప పిల్లలను చెరువులు, కుంటల్లో వదిలి వాటిపై ఆధారపడి జీవిస్తున్న ముదిరాజ్‌లపై ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ముదిరాజ్‌లు ఏర్పాటు చేసుకున్న చెరువులు, కుంటల్లో చేపల పెంపకానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎక్కడ చెరువులు, కుంటలు ఉన్నా ముదిరాజ్ సోదరులు ధైర్యంగా చేపల పెంపకం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని కొరివి నరసింహులు డిమాండ్ చేశారు.

# ఆపద సమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే జారె

ప్రజాదివాస్



ప్రమాదంలో గాయపడిన పోలీస్ కానిస్టేబుల్‌ను స్వయంగా తన వాహనంలో ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్యం అందేలా చేసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మానవత్వాన్ని చాటుకున్నారు సత్తుపల్లి నుంచి గండుగులపల్లికి వెళ్తున్న సమయంలో సరోజినాపురం వద్ద గండుగులపల్లి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ పిట్టల రాజు. ద్విచక్ర వాహన ప్రమాదానికి గురై గాయపడిన విషయాన్ని గమనించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే క్షతగాత్రుడిని తన వాహనంలో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స అందించే వరకు దగ్గరుండి పరిస్థితిని పరిశీలించారు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి సకాలంలో వైద్యం అందించడమే ముఖ్యమని భావించి ఎలాంటి ఆలస్యం లేకుండా ఆసుపత్రికి తరలించడం ద్వారా తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు ఆపదలో ఉన్న సమయంలో వెంటనే స్పందించి అండగా నిలవడమే ప్రజా ప్రతినిధిగా తన బాధ్యత అన్నట్లుగా ఆయన వ్యవహరించారు. అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొగ్గం రాజులగుంపు గ్రామానికి చెందిన జారె బాబురావు ను పరామర్శించారు ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.

# విద్యుత్ షాక్‌తో మహిళ మృతి..

ప్రజాదివాస్



భీంగల్ మండలం జాగిర్యాల్ గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఓ మహిళ మృతి చెందిన విషాద ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నూకల మమత (43), భర్త మల్లేష్, తన కొత్త ఇంటిలో బల్బు ఫిట్టింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైంది. తీవ్ర విద్యుత్ షాక్‌కు గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మమత మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. మృతురాలి భర్త మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీంగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు భీంగల్ ఎస్సై తిరుపతి తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం, కారు కోసం కన్నతల్లిపై దాడి..

-ఇంటికి నిప్పంటించిన కొడుకు

ప్రజాదివాస్



మద్యం తాగేందుకు, కొత్త కారు కొనుగోలు చేసేందుకు డబ్బులు ఇవ్వాలని కన్నతల్లిని వేధించిన ఓ యువకుడు.. ఆమెపై దాడి చేయడమే కాకుండా ఇంటికి నిప్పంటించిన ఘటన మెదక్ జిల్లా నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నస్కల్ గ్రామానికి చెందిన గౌతమ్ రెడ్డి గత కొన్ని నెలలుగా మద్యం, కారు కొనుగోలు కోసం డబ్బులు ఇవ్వాలని తన తల్లి రజినిని వేధిస్తున్నాడు. ఆమె డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో తరచూ దూషిస్తూ, దాడి చేస్తూ చంపుతానని బెదిరించేవాడు.ఈ క్రమంలో అక్టోబర్ 2న మద్యం సేవించి ఇంటికి వచ్చిన గౌతమ్ రెడ్డి తల్లితో గొడవపడ్డాడు. అతడి వేధింపులు భరించలేక రజిని రక్షణ కోసం రామాయంపేటలోని తన స్నేహితురాలి ఇంటికి వెళ్లింది. తల్లి ఇంట్లో లేకపోవడంతో ఆగ్రహించిన గౌతమ్ రెడ్డి ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.బాధితురాలు రజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు నిజాంపేట ఎస్ఐ రాజేష్ తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు నిందితుడు గౌతమ్ రెడ్డిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు

# అమ్మవారి దీవెనలే మనందరికీ శ్రీరామరక్ష

- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- పాల్వంచ లో పలు ప్రాంతాల్లో కర్ర పూజల్లో పాల్గొన్న కొత్వాల




ప్రజాదివాస్

అమ్మల కన్న అమ్మ పెద్దమ్మ దీవెనలే మనందరికీ శ్రీరామరక్ష అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని 1 వ డివిజన్ బొల్లోరిగూడెంలోజరిగిన కార్యక్రమాల్లో కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. బొల్లోరిగూడెం లోని టీం ఆదిశక్తి దుర్గామాత కమిటీ, దుర్గాదేవి నవరాత్రుల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న నవరాత్రులకు పనులు ప్రారంభించేందుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నవరాత్రులు వైభవంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు సీరపు సుగుణ, మాలంపాటి భవిత, కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, మహిపతి రామలింగం, కొండం వెంకన్న గౌడ్, సాదం రామకృష్ణారావు, వై. వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, బాడిశ శంకర్ రావు, మాలంపాటి కిరణ్, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# పేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలి

- టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు

ప్రజాదివాస్



సూర్యాపేట జిల్లాకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ చేపడుతున్న డిమాండ్‌కు టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. సూర్యాపేటను బుల్లెట్ ట్రైన్ మార్గంలో అనుసంధానం చేయడం ద్వారా జిల్లాకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు

# గురు బ్రహ్మాలు.. బి.ఎడ్ అధ్యాపకులు..

-రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్తలకు 'గురు వందనం' పురస్కారాలు

ప్రజాదివాస్

ఉపాధ్యాయ విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న బి.ఎడ్ అధ్యాపకులను గుర్తించి సత్కరించేందుకు 'గురు వందనం -- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్తల పురస్కారాలు--2026' కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించారు.కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు, ఎస్.వి. టీచర్ ప్లస్ ఈ-లెర్నింగ్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ పిల్లమారి వేదప్రకాష్ ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ఆఫ్ కాలేజెస్ ఆఫ్ ఎడ్యుకేషన్ (పేస్) ఇండియా, తెలంగాణ బి.ఎడ్ లెక్చరర్స్ అసోసియేషన్, తెలంగాణ ప్రైవేట్ బి.ఎడ్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్, నిర్వాహక కమిటీ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన 31 మంది అధ్యాపకులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేశారు. బి.ఎడ్ ఉపాధ్యాయ విద్యా రంగంలో విశిష్ట సేవలు, విద్యా ప్రమాణాల అభివృద్ధి, భవిష్యత్ ఉపాధ్యాయుల రూపకల్పన, ఉపాధ్యాయ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్న వారిని గుర్తించి గౌరవించడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ వి. సుధాకర్, చైర్ ప్రొఫెసర్, చాణక్య యూనివర్సిటీ, బెంగళూరు; డాక్టర్ పి. శంకర్, అసోసియేట్ ప్రొఫెసర్, నిప న్యూఢిల్లీ; ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్, డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్ ఆడిట్, తెలంగాణ యూనివర్సిటీతో పాటు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన డాక్టర్ లలిత, డాక్టర్ సునీత, పలువురు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యా రంగంలో అంకితభావం, విద్యా నాయకత్వం, నూతన ఆవిష్కరణలు, వృత్తిపరమైన నైపుణ్యం,



విశిష్ట సేవలను గుర్తిస్తూ 'గురు వందనం' కార్యక్రమాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ వేదప్రకాష్‌ను అభినందించి సన్మానించారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని బి.ఎడ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బి.ఎడ్ లెక్చరర్లు, ఉపాధ్యాయ విద్యావేత్తలు, విద్యా పరిపాలకులు, విద్యారంగ ప్రముఖులు పాల్గొన్నారు.

# రూ.1.93 కోట్ల గంజాయి కేసులో మరో ముగ్గురిపై పీడీ యాక్ట్..

ప్రజాదివాస్

రూ.1.93 కోట్ల విలువైన 387.128 కిలోల గంజాయి అక్రమ రవాణా కేసులో మరో ముగ్గురు నిందితులపై పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం ఏడుగురిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.ఈ కేసులో 2026 జూన్ 20న ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి మహారాష్ట్రలోని నాసిక్‌కు గంజాయి తరలిస్తున్నట్లు దేవునిపల్లి పోలీసులకు సమాచారం అందింది. ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు జాతీయ రహదారి-44పై తనిఖీలు చేపట్టాయి. క్యాసంపల్లి శివారులోని రాయల్ ధాబా సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని తనిఖీ చేయగా, పైభాగంలో



పనసపండ్లు ఉంచి వాటి కింద సంచుల్లో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనం నుంచి 387.128 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.1,93,56,400గా పోలీసులు తెలిపారు.తాజాగా పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ అయిన వారిలో ఇందల్వాయి మండలం తిర్మన్‌పల్లికి చెందిన షేక్ కరీముల్లా ఏ షేక్ కరీం (41), గైని సుభాష్ (35), షేక్ రహీమ్ (59) ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురిపై పీడీ యాక్ట్ అమలు చేయగా, తాజాగా మరో ముగ్గురిపై చర్యలు తీసుకోవడంతో మొత్తం ఏడుగురిపై పీడీ యాక్ట్ అమలైంది.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, నిల్వలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక నిఘా, వాహనాల తనిఖీలు, నాకాబందీలు, ప్రత్యేక ఆపరేషన్లు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్, పోలీస్ అధికారులకు లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని ప్రజలకు సూచించారు.

# సహకార సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

- సహకార వ్యవస్థతో రైతులకు మరిన్ని అవకాశాలు
- ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజాదివాస్

కాపులకనపర్తి సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదాం మరియు షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సంగెం మండలం రామచంద్రపురం గ్రామంలో ఎఫ్ ఎస్ సి ఎస్ కాపులకనపర్తి సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన 250 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాం మరియు షాపింగ్ కాంప్లెక్స్ ను జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాపులకానిపర్తి సొసైటీ అంటే తనకు ప్రత్యేక గౌరవం ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సహకార సంఘాల బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు.సహకార వ్యవస్థ ద్వారా రైతుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు. సొసైటీ రైతులకు ప్రత్యేకంగా 1907 మందికి 14.77 కోట్ల రైతు రుణమాఫీ చేశామని అన్నారు.రైతుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సహకార సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.స్థానిక నాయకత్వం ఎంత బలంగా పనిచేస్తే, ప్రభుత్వం నుంచి అంతే స్థాయిలో ప్రోత్సాహం అందుతుందని అన్నారు.రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా ఈ గోదాం, సొసైటీ కార్యకలాపాలకు ఉపయోగపడేలా షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని,సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా



ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తుందని, రాష్ట్రంలో ప్రథమంగా మహిళలతో పరకాల ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఒ నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్, స్థానిక సర్పంచ్ పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బండారిగుంపులో విద్యుత్ సౌకర్యాల కల్పనకు శ్రీకారం

ప్రజాదివాస్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మీటర్ల పంపిణీ : మండలంలోని రెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బండారిగుంపులో విద్యుత్ సౌకర్యాల విస్తరణకు చర్యలు చేపట్టారు. సర్పంచ్ ఉమ్మల వెంకటరమణ, ఉప సర్పంచ్ దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అలాగే ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు విద్యుత్ మీటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో దానేలు రెడ్డి, బొల్లి వెంకటేష్ రెడ్డి, కనితి పాపయమ్మ, పెనుబల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రివిలేజ్ ఫీజు ప్రతిపాదనలు బార్ అండ్ రెస్టారెంట్లకు మరణ శాసనమా?

**- సమస్యలు పరిష్కరించాలని రెండున్నర సంవత్సరాలుగా కమిషనర్ ఆఫీసు - ఎక్సైజ్ మంత్రి వద్దకు తిరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం**

**- బార్--రెస్టారెంట్లకు ఐదేళ్ల రెన్యువల్ విధానం పరిశీలించాలి. దీనివల్ల**

**- ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక నష్టం లేదు ప్రివిలేజ్ ఫీజుకు నిరసనగా**

**- సోమవారం తెలంగాణలోని బార్ అండ్ రెస్టారెంట్లు బంద్**

ప్రజాదివాస్

అబ్కారి శాఖలో కింది స్థాయి ఎక్సైజ్ సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు, అలాగే ాుఖీ, జుఅటశీతీషివఎవత్ విభాగాల పనితీరుకు సంబంధించి వస్తున్న లంచాలు, అక్రమ వసూళ్ల ఆరోపణలపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరపాల్సిన అవసరం ఉంది. ఈ ఆరోపణలు వాస్తవమని నిర్ధారణ అయితే, బాధ్యులపై చట్టపరమైన మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో, నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న అధికారులపై ఆధారరహిత ఆరోపణలు రాకుండా పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

### ప్రివిలేజ్ ఫీజు ప్రతిపాదనపై పునరాలోచన అవసరం

బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించి ప్రివిలేజ్ ఫీజు పెంపు లేదా అదనపు ఆర్థిక భారం మోపే ప్రతిపాదనలు అమలులోకి వస్తే, ఇప్పటికే ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న వ్యాపారాలపై మరింత భారం పడే అవకాశం ఉంది. దీని ప్రభావం కేవలం బార్ యజమానులకే పరిమితం కాకుండా, వాటిపై ఆధారపడే ఉద్యోగులు, సరఫరాదారులు, చిన్న వ్యాపారాలు, అలాగే సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్లు మరియు జిల్లాల స్థానిక ఆర్థిక కార్యకలాపాలపై కూడా పడే అవకాశం ఉంది. అందువల్ల ఏదైనా కొత్త ఫీజు విధానాన్ని అమలు చేసే ముందు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం, వ్యాపారాలపై పడే భారం, ఉద్యోగాలపై ప్రభావం, స్థానిక ఆర్థిక వ్యవస్థపై ప్రభావం వంటి అంశాలపై సమగ్ర అధ్యయనం నిర్వహించాలి. ఐదేళ్ల రెన్యువల్ విధానం పరిశీలించాలి బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్సులను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయడం కంటే, నిబంధనలకు లోబడి ఐదేళ్లకు ఒకసారి రెన్యువల్ చేసే విధానాన్ని ప్రభుత్వం పరిశీలించాలి.ఇలాంటి విధానం వల్ల ప్రభుత్వానికి చట్టబద్ధమైన లైసెన్స్ ఆదాయంలో తప్పనిసరిగా నష్టం వస్తుందని ముందుగానే నిర్ధారించలేం. మరోవైపు, పదేపదే రెన్యువల్ ప్రక్రియలో వ్యాపారులకు ఎదురయ్యే పరిపాలనా ఇబ్బందులు, అనవసర ఆలస్యాలు, అధికారుల వద్దకు తిరగాల్సిన పరిస్థితులు తగ్గే అవకాశం ఉంటుంది. పారదర్శకమైన ఆన్‌లైన్ రెన్యువల్ విధానం, నిర్దిష్ట కాలపరిమితి, అధికారుల విచక్షణాధికారాల తగ్గింపు వంటి చర్యలు తీసుకుంటే వ్యాపారులకు ఉపశమనం కలగడంతో పాటు, అవినీతి ఆరోపణలకు దారితీసే అవకాశాలు కూడా తగ్గవచ్చు.పత్రికా ప్రకటనలకు కాకుండా విధానపరమైన మార్పులు కావాలి బార్ అండ్ రెస్టారెంట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కేవలం పత్రికా ప్రకటనలు చేయడం కాకుండా, వ్యాపారులు, ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఆర్థిక నిపుణులతో చర్చించి శాశ్వత పరిష్కారాలను రూపొందించాలి. అబ్కారి శాఖలో ాుఖీ, జుఅటశీతీషివఎవత్ సహా అన్ని స్థాయిల్లో పారదర్శకత, జవాబుదారీతనం, ఆన్‌లైన్ పర్యవేక్షణ, ఫిర్యాదులపై స్వతంత్ర విచారణ ఉండేలా చర్యలు తీసుకోవాలి."ప్రభుత్వ ఆదాయం పెరగాలి - వ్యాపారాలు కూడా బతకాలి - అవినీతికి అవకాశం లేకుండా వ్యవస్థ మారాలి" అనే విధానపరమైన లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని బార్ అండ్ రెస్టారెంట్ రంగానికి చెందినవారు అభిప్రాయపడుతున్నారు.

### కొత్తగా బార్ టెండర్లు వేసి అభ్యర్థులకు హెచ్చరిక

ప్రజా ప్రభుత్వం బార్ అండ్ రెస్టారెంట్ల సమస్యలు రెండున్నర సంవత్సరాలుగా పరిష్కరించకపోగా మరియొక కొత్త సమస్యను జత చేసింది ప్రస్తుతం బార్ అండ్ రెస్టారెంట్లకు మార్జిన్ 18 శాతం ఇస్తుంది ఇప్పుడు కొత్తగా ప్రివిలేజ్ ఫీజు 10% వసూలు చేయమని క్యాబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదించినదట క్యాబినెట్ సబ్ కమిటీ లో మనుషులు గా ఆలోచన చెయ్యాలి . బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులుగా ఛతికిలపడ్డ మాకు ప్రజా ప్రభుత్వం కొంతైనా మేలు చేస్తుందని రెండున్నర సంవత్సరాలుగా గంపెడాశతో ఎదురు చూస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ యజమానులకు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకునే విధంగా



ప్రోత్సహిస్తుంది. బార్ అండ్ రెస్టారెంట్లలో 100% బీరు 200% లిక్కర్ ఎక్కువ రేట్లతో అమ్ముతున్నారని క్యాబినెట్ సబ్ కమిటీ మాట్లాడి 10% ప్రివిలేజ్ ఫీజు రూపంలో వసూలు చేయమని ప్రతిపాదించిన దాని వినికిడి. జిల్లాల్లో మునిసిపాలిటీ కార్పొరేషన్లలో ఒకసారి బార్ అండ్ రెస్టారెంట్లు కనీసం కిరాణా షాపులలో 30% మార్జిన్ మనీ ఉంటుంది వైన్ షాపులలో బార్ అండ్ రెస్టారెంట్లలో 18% మార్జిన్ మనీ ఉంటుంది అది ఇప్పుడు 42 లక్షలు లైసెన్సు ఫీజు ఉన్న బార్ అండ్ రెస్టారెంట్లు లక్ష రూపాయల స్టాకును పర్చేజ్ చేస్తే 8% మార్జిన్ మనీ ఉంటుంది. కొత్తగా బార్ అండ్ రెస్టారెంట్ కోసం టెండర్లు వేసే అభ్యర్థులు పూర్తిగా తెలుసుకొని టెండర్లు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నరక కూపంలో ఆత్మహత్యలు చేసుకునే విధంగా ఇప్పటివరకు బార్ అండ్ రెస్టారెంట్లకు ఏ చిన్న సమస్య కూడా పరిష్కరించబడలేదు కమిషనర్ ఎక్సైజ్ శాఖ మంత్రి ని రెండున్నర సంవత్సరాలలో 60 సార్లు కలిశారు ఒక్క చిన్న సమస్య కూడా పరిష్కారం కాకపోగా కొత్తగా ప్రివిలేజ్ ఫీజు రూపంలో బార్ అండ్ రెస్టారెంట్ల నాశనాన్ని చూడాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం బార్ అండ్ రెస్టారెంట్ల పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి లాభాలు ఉన్నట్లయితే మీరు ఏమి చేసినా మేము భరిస్తామని వందల మందికి ఉపాధిని కల్పించే బార్ రెస్టారెంట్లను టిఆర్ఎస్ ప్రభుత్వంలోనైనా కొన్ని సమస్యలు పరిష్కరించి వెంటిలేటర్ మీద నుండి బయట పడేశారు. కానీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వంటి లెటర్ మీద ఉన్న మనిషిని మార్చురీకి పంపించడానికి ప్రయత్నం చేస్తుంది. ఇటువంటి పరిస్థితుల వల్ల మాకు ఏదైనా జరిగితే మా కుటుంబాల ఉసురు ప్రజా ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుందని బార్ అండ్ రెస్టారెంట్ లో యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

15

# ఆర్మూర్ చేనేత సహకార సంఘంలో గాంధీ జయంతి

**- చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చేన్న రవి కుమార్**

ప్రజాదివాస్



ఆర్మూర్ లో నీ చేనేత సహకార సంఘం లో గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా గాంధీ జయంతిని నిర్వహించారు. మరియు నివాళులు అర్పించారు.భారత జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మా గాంధీ) జన్మదినం. ఆయన 1869 అక్టోబర్ 2న గుజరాత్ లోని పోర్ బందర్ లో జన్మించారు.చేనేత సహకారం సంఘం అధ్యక్షులు చెన్నా రవికుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన అహింసా పోరాటాన్ని గుర్తు చేసుకోవడానికి ఈ రోజు అంతర్జాతీయ అహింసా దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ నాన్ వైలెన్స్) గా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. భారతదేశంలో జాతీయ సెలవు దినం ఖాదీ, స్వచ్ఛత, అహింస సందేశాలను ప్రచారం చేద్దాం..గాంధీజీ సూత్రాలు: సత్యం, అహింస, సత్యాగ్రహం, స్వదేశీ పాటిదామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ గురుడు రాశీచందర్, అవధూత అరుంధతి,డాక్టర్ ప్రవీణ్ కుమార్,కార్మికులు, సిబ్బంది మరియు డిజైనర్ మాటేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంకల్ప సేవా బైక్ యాత్రకు ఘన సంఘీభావం



ప్రజాదివాస్

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ నాయకత్వం మరియు ఆశయాలకు సంఘీభావంగా తిరుపతి నుంచి వారణాసి వరకు కొనసాగుతున్న ప్రజాసంకల్ప సేవా బైక్ యాత్ర వరంగల్ నగరానికి చేరుకున్న సందర్భంగా పోచమ్మ మైదానం సెంటర్‌లో యాత్రికులను కలిసి ఘనంగా శాలువా, పూలతో సత్కరించి,స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ నాయకులు, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు జి.ఎల్. శ్రీదర్, నల్లకుంట రవికుమార్ , పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పొత్తురాజు అనిల్, మచ్చా లక్ష్మణ్ (ఆఫీస్ మేనేజర్) తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయం మానుకోవాలి అభివృద్ధి కి సహకరించండి మీడియా సమావేశం నిర్వహించిన మందుల బాలు

**- ఆర్మూర్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు**

ప్రజాదివాస్

ఆర్మూర్ నియోజక వర్గం లో బిజెపి నాయకులు మీడియా సమావేశంలో కోరడం జరిగింది. శనివారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రెండు పడక గదుల పంపిణీ కార్యక్రమం జరిగాయని అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షాలు ఆర్మూర్ లో నిందలు వేస్తున్నాయని ప్రతిదీ అధికారుల సమక్షంలో మాత్రమే జరిగిందని కేంద్రం నుంచి నిధులు రావడం అదే చివరి రోజు అని అందుకే కొంతమంది లబ్ధిదారులకైన ప్రయోజనం చేకూరాలని ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని మంత్రిని ఒప్పించి ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన ఆర్మూర్ పైడి దాకేశ్ రెడ్డి ఎమ్మెల్యేకు అభినందనలు తెలపాల్సింది పోయి నిందలు వేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అలాగే ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ కార్యాలయం




ఇంటిగ్రేట్ రెవెన్యూ కార్యాలయం ఒకే చోటు ఉండటం వల్ల ప్రజలకు వేసులుబాటు అవుతుందని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అభివృద్ధి లో రాజకీయాలక తీతంగా నాయకులను కలుస్తూ నిధులు మంజూరయ్యే విధంగా చూస్తున్నాడని దమ్ముంటే నిధులు తేవాలి కానీ వచ్చిన నిధులను ఆపే విధంగా చూడడమే ఉందని పట్టణానికి మధ్యలో మున్సిపల్ కార్యాలయం ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ కార్యాలయం ఉండాలని మార్కెట్ పట్టణ శివారులో ఉంటే దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని నాయకులన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం రాజకీయ పబ్బం కోసం మాత్రమే మాట్లాడుతు న్నారని అవినీతి పనులు కాంగ్రెస్ నాయకులకు అలవాటని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, నూతన శ్రీనివాస్ రెడ్డి, పుల్కం వేణు, వివేక్, కలిగోడు గంగాధర్ ఉదయ్ గౌడ్ కలిగొట్ ప్రశాంత్, ఆకుల రాజు కౌన్సిలర్లు యామాద్రి భాస్కర్, బొట్టు రాజు, పాన్ శీను, అరుణ్, దొండి ఈశ్వర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగిశెట్టి సాయినాయుడు కుమారుడి బారసాల వేడుకలో పాల్గొన్న జగ్గయ్యపేట వైఎస్ఆర్సిపి నాయకులు

ప్రజాదివాస్



జగ్గయ్యపేట పట్టణానికి చెందిన రంగిశెట్టి సాయినాయుడు లావణ్య దంపతుల కుమారుడి బారసాల వేడుక ఘనంగా నిర్వహించారు ఈ శుభకార్యానికి జగ్గయ్యపేట వైఎస్ఆర్సిపి నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రచార కమిటీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్ జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ మాజీ పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దివ్వేల రామారావు సీనియర్ వైఎస్ఆర్సిపి 29వ వార్డు నాయకులు పానకాల ప్రసాద్ మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు గోగుల వెంకయ్య ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్దు నాయక్ తూము అశోక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా చిన్నారిని ఆప్యాయంగా ఆశీర్వదించి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు రంగిశెట్టి సాయినాయుడు లావణ్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబంలో ఎల్లప్పుడూ సంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ వేడుక కుటుంబ సభ్యులు బంధుమిత్రులు నాయకుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది